క్లుప్తంగా

మంత్రి కుటుంబ సభ్యుల పూజలు



కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో శ్రీదేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తల్లి జయమ్మ, ఇతర కుటుంబ సభ్యులు శ్రీకాళేశ్వరముక్తీశ్వరున్ని, శ్రీశుభానంద, సరస్వతీ అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆదివారం వారు ఆలయానికి రాగా, ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం గర్భగుడిలో ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. శ్రీశుభానందదేవి అమ్మవారిని ఆలయంలో ఆశీర్వచన వేదిక వద్ద వారిని పట్టువస్త్రాలతో సన్మానించారు. అర్చకులు తీర్థప్రసాదం అందజేశారు. వారి వెంట ఆలయ సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు కోట రాజబాపు, మెంగాని అశోక్, కామిడి లక్ష్మీశ్రీనివాస్‌రెడ్డి, వరప్రసాద్, శకీల్, పవన్, వామన్‌రావు, తిరుపతి ఉన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం



భూపాలపల్లి రూరల్: క్రీడల్లో గెలుపోటములు సహజమని మాదిరాజు రవి కుమార్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఇంటర్ డిస్ట్రిక్ట్ క్రికెట్ టోర్నమెంట్ చివరి రోజు ఫైనల్ గెలిచిన క్రీడకారులకు బహుమతి ప్రదాన కార్యక్రమానికి మాదిరాజు సాయి రతన్ యువసేన(ఎంఎస్ఆర్) వ్యవస్థాపకుడు సాయి రతన్ తండ్రి మాదిరాజు రవి కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని బహుమతులను అందజేశారు. మొదటి బహుమతికిగా రూ.20వేలు, రెండవ బహుమతికి రూ.10వేలు, మూడవ బహుమతికి రూ.5వేలు అందించారు. లింగారెడ్డి, కుతాడి సతీష్, మదూరి అఖిల్, సుంకల భువన్ రావు, నాగవెల్లి విక్రమ్, కందాల పరిపూర్ణ చారి, బుర్ర మహేశ్, బుర్ర అశోక్, మాలోతు నరసింహ, అనిల్, కార్తీక్ పాల్గొన్నారు.

నియామకం

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో శ్రీకాళేశ్వరముక్తీశ్వర ట్రాలీయూనియన్ అధ్యక్షుడిగా బొల్లం కిషన్‌ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా సుంకరి పవన్, కోశాధికారిగా మక్బూద్‌లను నియమించారు. ఈ కార్యక్రమంలో యాదగిరి సతీష్, శ్రీనివాస్, రాజశేఖర్, శ్రీకాంత్, సాగర్, ఫర్వేజ్, తిరుపతి, మనోహర్, జావీద్, రవి, శ్రీను, సాయి, శ్రీధర్ ఉన్నారు.

చికిత్స పొందుతున్న కౌలు రైతు మృతి

కాటారం: పురుగుల మందు తాగి చికిత్స పొందుతున్న కౌలు రైతు మృతి చెందిన సంఘటన మండలంలో ఆదివారం చోటు చేసుకుంది. ఎస్సై అభినవ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి గ్రామానికి చెందిన కొండ రాజబాబు (45) కౌలు రైతు 10 సంవత్సరాల నుంచి పలిమెల గ్రామంలో భూములు కౌలు తీసుకొని పత్తి పంట సాగు చేశాడు. రెండు సంవత్సరాలుగా వర్షాల కారణంగా పత్తి పంట దెబ్బతిని దిగుబడి రాకా రూ.7లక్షల మేర అప్పు చేశాడు. అలాగే కాటారం వచ్చి 4 ఎకారల మేర భూమి కౌలుకు తీసుకొని పత్తి సాగు చేశాడు. సరైన సమయంలో వాతావరణం అనుకూలించకా పత్తి దిగుబడి సక్రమంగా రాలేదు. దీంతో మరో రూ.3 లక్షల మేర అప్పు అయింది. దీనికి తోడు అతడి కూతురు చనిపోయిన బాధను మనుసులో పెట్టుకోని జీవతంపై విరక్తి చెంది మనస్థాపంతో ఈనెల 1న ఇంటి వెనుకాల గడ్డి మంది తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎంకు తరలించారు. కాగా చికిత్స పొందుతూ ఆదివారం రాజుబాబు మృతి చెందినట్లు ఎస్సై వెల్లడించారు. భార్య రాజేశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ప్రమాదకరంగా రహదారులు

- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు



అధ్వానంగా ఉన్న దుంపెల్లిగూడెం నుంచి గోవిందరావుపేటకు వచ్చే రహదారి

గోవిందరావుపేట: మండలంలోని గ్రామాల నుంచి మండల కేంద్రానికి కలుపుతూ ఉన్న రోడ్లు శిథిలావస్థకు చేరుకోని ప్రమాదకరంగా మారాయి. మండల కేంద్రం నుంచి దుంపెల్లిగూడెం గ్రామం మీదుగా ఎల్‌బీనగర్‌కు వెళ్లే దారి అడుగడుగునా గుంతలు ఏర్పడి పూర్తిగా ధ్వంసమైంది. ఆ రోడ్డు నుంచి వెళ్లే వాహనదారులు నరకయాతన అనుభవిస్తున్నారు. ద్విచక్ర వాహనాలు, ఆటోలు, స్కూల్ బస్సులపై వెళ్లేవారు ప్రాణాలు అరచేతిలో పట్టుకోని ప్రయాణిస్తున్నారు. వర్షం పడి వర్షపు నీరు నిల్వ ఉండడంతో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ రోడ్డు గుండా 24 గంటలు ఎల్‌బీనగర్, మాన్యతండా, రాంనగర్, దుంపెల్లిగూడెం వాసులు ప్రతీ నిత్యావసరానికి దాదాపు 6 కిలో మీటర్ల దూరంలో ఉన్న మండల కేంద్రానికి వందల సంఖ్యలో ప్రయాణం చేస్తుంటారు. ఆయా గ్రామస్తులు అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకునే నాథుడే లేడని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ఆ మార్గంగుండా వెళ్లాలి అంటే భయంగా ఉందని వాపోతున్నారు. ఇప్పటికైనా నాయకులు, అధికారులు స్పందించి మండల కేంద్రం నుంచి ఆయా గ్రామాలకు రోడ్డు వేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

భయం వేస్తోంది



మండల కేంద్రానికి వెళ్లే రోడ్డు మొత్తం ధ్వంసమై గుంతలు ఏర్పడ్డాయి. రాత్రి పూట ఏదైనా అత్యవసర పని కోసం వెళ్లాలి అంటే గుంతల్లో వర్షపు నీరు నిల్వ ఉండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ రోడ్డు గుండా ప్రయాణించాలంటే భయమేస్తుంది. 108 వాహనాలు, స్కూల్ బస్సులు రావాలన్నా వారు కూడా భయపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకోని త్వరగా రోడ్డు పనులు చేపట్టి, పూర్తి చేయాలని కోరుతున్నాను.

– మధుసూదన్ రెడ్డి, దుంపెల్లిగూడెం

నిర్మాణానికి అనుమతి వచ్చింది



మండల కేంద్రం నుంచి దుంపెల్లిగూడేనికి వెళ్లే రోడ్డుకు బీటీ రోడ్డు నిర్మాణానికి అనుమతి వచ్చింది. సుమారుగా కోటి రూపాయలతో రోడ్డు నిర్మాణం కోసం టెండర్ ప్రాసెస్ జరుగుతుంది. త్వరలోనే టెండర్ ప్రక్రియను పూర్తి చేసి కాంట్రాక్టర్‌తో పనులు పూర్తి అయ్యేలా చూస్తాం.

– ధర్మేందర్ రావు, డీఈఈ పంచాయతీ రాజ్ శాఖ, గోవిందరావుపేట

ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి



గ్రామస్తులతో మాట్లాడుతున్న సీఐ శంకర్

వెంకటాపురం(ఎం): సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలను ప్రజలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ములుగు సీఐ శంకర్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని బొడ్రాయి వద్ద గ్రామస్తులతో మాట్లాడారు. బతుకమ్మ ఉత్సవాలు అంగరంగవైభవంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనసాగుతున్నాయని, సద్దుల బతుకమ్మ, దసరా పండుగలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసుల భద్రత ఉంటుందన్నారు. పండుగల సందర్భంగా ఎలాంటి అల్లర్లు పాల్పడినా, సమస్యలు సృష్టించిన చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జక్కుల సతీష్, ట్రైయినీ ఎస్సై మహేష్ ఉన్నారు.

ఆత్మరక్షణకు కరాటే అవసరం



బహుమతులు అందజేస్తున్న సూర్య

ఎస్ఎస్‌తాడ్వాయి: ఆత్మరక్షణ కోసం విద్యార్థులు కరాటే విద్యను నేర్చుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి సీతక్క తనయుడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన కార్యదర్శ ధనసరి సూర్య అన్నారు. మండలంలోని మేడారంలో షాటోఖాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నాలుగు రోజుల నుంచి విద్యార్థులకు సెల్ఫ్ డిఫెన్స్ కరాటే శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. కాగా, ఆదివారం ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూర్య హాజరై శిక్షణలో విజేతలుగా నిలిచినా విద్యార్థులకు బహుమతులు, షర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చదువు, ఆటపాటలతో పాటు కరాటే విద్యను నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్ర బాబు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మారం సుమన్ రెడ్డి, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గజ్జెల రాజశేఖర్, మేడారం యూత్ గ్రామ కమిటీ అధ్యక్షుడు సిద్దబోయిన రానా రమేష్, నాయకులు చర్పా నేతాజీ, కుర్సం రవి పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న గోవుల పట్టివేత



వాహనంలో గోవులు

వాజేడు: అక్రమంగా తరలిస్తున్న గోవులను పట్టుకున్నట్లు ఎస్సై రుద్రారపు హరీశ్ తెలిపారు. మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామం వద్ద జాతీయ రహదారిపై వాహన తనిఖీలను నిర్వహిస్తుండగా ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా బొలేరా వాహనంలో గోవులను ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నుంచి హైదరాబాద్ గో వదశాలకు తరలిస్తున్నారని తెలిపారు. కాగా, గోవులను తరలిస్తున్న షేక్ ఆలి, షేక్ మోయినుద్దీన్ అనే ఇద్దరిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. గోవులను సంరక్షణార్థం గోశాలకు తరలించినట్లు వెల్లడించారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు



వెంకటాపురం(ఎం): అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు



ములుగులో..

ములుగు: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం దుర్గామాత లలితాత్రిపురసుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. కాగా, పూజా కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. పైడిమల్ల శోభారాణి–అనిల్‌కుమార్ దంపతులు రామాలయం ఆవరణలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం అమ్మవారిని కూరగాయలతో అలంకరించారు. ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడు బండారి మోహన్‌కుమార్, అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్‌రెడ్డి, సభ్యులు గట్ల సత్యనారాయణ, దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి, కొత్త సురేందర్, గట్ల శ్రీనివాస్‌రెడ్డి , ఆవుల ప్రశాంత్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ప్రమోద్‌రెడ్డి, రాకేష్‌రెడ్డి పాల్గొన్నారు.

వెంకటాపురం(ఎం): దేవీ శరన్నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన దుర్గామాత లలిత త్రిపుర సుందరి దేవిగా ఆదివారం భక్తులకు దర్శనిమిచ్చారు. అర్చకుడు ముడుంబా రఘునాథచార్యులు అమ్మవారికి బంగారు వర్ణం కలిగిన చీరను అలంకరించి, నైవేద్యాలు సమర్పించారు. మండల కేంద్రానికి చెందిన కొంపెల్లి ప్రమోద్‌రెడ్డి దంపతులు అమ్మవారికి కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు ముప్పు పూర్ణేందర్, పల్నాటి సురేష్, చింతిరెడ్డి రమణారెడ్డి, కోటి, రమేష్, హరీష్, ఆదిత్య, సన్నీ, వరుణ్‌లు పాల్గొన్నారు.



అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దాత ప్రమోద్‌రెడ్డి

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



ఎస్ఎస్ తాడ్వాయి: నగదు ఇస్తున్న నాయకులు



టేకుమట్లలో..

ఎస్ఎస్‌తాడ్వాయి: మండలంలోని బీరెల్లి గ్రామానికి చెందిన మంతెన సందీప్ ఆర్థిక ఇబ్బందులతో ఇటీవల హైదారాబాద్‌లో ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ పార్టీ నాయకులతో కలిసి పరామర్శించి రూ.5వేలు నగదు, 50 కేజీల బియ్యం అందజేశారు. బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఎండి ముజఫర్, సహకార సంఘం మాజీ చైర్మన్ పాక సాంబయ్య, బీరెల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ ఇర్సవడ్ల భవాని నారాయణ, నాయకులు వంగరి సదానందం, కాయితీ లింగాచారి, జాజ శివ, దాయ వెంకటేశ్వర్లు, వంగరి రమేశ్, అలెం సాంబ శివరావు, దాసరి శివనందం, బండారి చంద్రయ్య, భూష బోయిన రమేశ్, సత్యనారాయణ, సాంబయ్య పాల్గొన్నారు.

టేకుమట్ల: మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన పొన్నం మల్లయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని ఆదివారం గౌడ సంక్షేమ సంఘం నాయకులు పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. గౌడ సంక్షేమ సంఘ గౌరవ అధ్యక్షుడు నేరేళ్ల రామక్రిష్ణగౌడ్, కానిస్టేబుల్ పులి అశోక్, రాజేష్, సతీష్, సునీల్, గవాస్కర్, చంద్రయ్య, కుమార్, హరిక్రిష్ణ, సంతోష్, రాజు, నేరేళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా స్వాధీనం



గుడుంబాను చూపిస్తున్న పోలీసులు

వాజేడు: మండల పరిధిలోని మండపాక వద్ద అక్రమంగా తరలిస్తున్న గుడుంబాను పట్టుకున్నట్లు ఎస్సై రుద్రారపు హరీష్ తెలిపారు. మండల పరిధిలోని మండపాక వద్ద జాతీయ రహదారిపై ఆదివారం వాహన తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ క్రమంలో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని తాళ్ల గూడెం గ్రామం నుంచి నంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనంపై ఏటూరునాగారం మండల పరిధిలోని శంఖర్‌రాజ్ పల్లికి చెందిన ఆత్కూరి రవి, ఆత్కూరినాథ్ అనే ఇద్దరు పోలీసులను చూసి పారిపోతుంతే వెంబడించి పట్టుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుంచి 200 లీటర్ల గుడుంబా, ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు

చిట్యాల: మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత పాఠశాల 1999–2000 బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు అనాటి తీపీ జ్ఞాకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం గురువులను ఘనంగా సన్మానించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాలకు కంప్యూటర్, పోడియం, రెండు టేబుల్స్, ఎలక్ట్రికల్ బెల్, హెడ్ మాస్టర్ చైర్, వైర్‌లేస్ మౌత్ అందజేశారు. అలాగే పాఠశాలలో మరమ్మతులకు గురైన వాటర్ ప్యూరిఫైర్ మిషన్‌ను రిపేర్ చేయించారు. అలాగే వారితో కలిసి చదువుకుని అనారోగ్యంతో మృతి చెందిన మిత్రుల కుటుంబాలకు రూ.28వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు సోమేశ్వర్, ఐత రాజయ్య, శ్యాంసుందర్, తిరుపతి ఉన్నారు.

ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి

కాళేశ్వరం: ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ అన్నారు. ఆదివారం మహదేవపూర్ మండలం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ.. ఎస్సీలకు డీఎస్సీ నియామకాల్లో తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఆ నియమాకాల్లో ఎస్సీల నియామకాలు ఆపాలని మిగితా వర్గాలను భర్తీ చేసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్య తీసుకోవాలన్నారు. ఈనెల 9న అంబేడ్కర్ విగ్రహం నుండి కలెక్టరేట్ వరకు నల్ల జెండాలతో నిరసన కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీస్ నాయకులు అన్ని గ్రామాల నుంచి తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి మంత్రి రవితేజ, మండల ఉపాధ్యక్షుడు చింతకుంట సదానందం, నాయకులు బెల్లంపల్లి ప్రవీణ్ కుమార్, యువజన నాయకులు సదానందం, రాము, శ్రీకాంత్, కొయ్యల సమ్మయ్య, లింగాల సాగర్, లింగాల సుశాంత్, నల్లబుగా భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

యువకుడి అదృశ్యం

రేగొండ: కొత్తపల్లిగోరి మండలంలోని చిన్నకోడేపాక గ్రామానికి చెందిన బొట్ల భువనదత్తు అనే యువకుడు అదృశ్యమైనట్లు ఎస్సై సందీప్‌కుమార్ ఆదివారం తెలిపారు. ఎస్సై తెలిపి న వివరాల ప్రకారం.. భువనదత్తు శనివారం సాయంత్రం ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు పలు చోట్ల గాలించిన ఆచూకీ లభించలేదు. యువకుడి తండ్రి బొట్ల రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

సురేఖపై విమర్శలు సరికాదు

టేకుమట్ల: రాష్ట్ర మంత్రి సురేఖపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు సరికాదని అంకుషాపూర్ మాజీ ఎంపీటీసీ మంద రవి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. ఎంపీ రఘునందర్‌రావు సోదరా భావంతో వేసిన నూలు దండపై బీఆర్ఎస్ నేతలు సోషల్ మీడియా వేదికగా ట్రోల్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. పేదల పెన్నిధిగా పేరుగాంచిన సురేఖను కావాలనే టార్గెట్ చేస్తూ రాద్ధాంతం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకులు మంత్రి కొండ సురేఖపై చేస్తున్న రాద్ధాంతాన్ని నిలిపి వేయాలని కోరారు.

రేపు 'మొక్క ముడుపు' సమ్మేళనం

ఎస్ఎస్‌తాడ్వాయి: మేడారంలో పర్యావరణాన్ని కాపాడడంతోపాటు ప్లాస్టిక్ నివారణ కోసం మొక్క ముడుపు పండుగ ఆత్మీయ సమ్మేళనాన్ని ఈనెల 8న నిర్వహించేందుకు మేడారం యూత్ సిద్ధమవుతోంది. మండలంలోని నార్లాపూర్ చింతల్‌క్రాస్ వద్ద వనదేవతలకు ముడుపుగా తొలిసారిగా మేడారం, రెడ్డిగూడెం గ్రామస్తులు కలిసి మొక్క నాటే ముడుపు పండుగ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పకృతి ఒడిలో వేలసిన వనదేవతలను దర్శించుకునేందుకు రాష్ట్రాల నుంచే కాకుండా దేశ నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివస్తున్నారు. అమ్మవార్లకు సేవ చేయాలనే సంకల్పంతో మొక్క నాటే ముడుపు పండుగ కార్యక్రమానికి మేడారం ఆదివాసీ యువత ప్రత్యేక చొరువ తీసుకుంటుంది. నార్లాపూర్ చింతల్ క్రాస్ వద్ద అమ్మవార్లకు ముడుపుగా మొక్క నాటి తర్వాత మేడారానికి వచ్చే ప్రతి భక్తుడు వనదేవతలకు మొక్కను ముడుపుగా నాటేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మొక్క ముడుపు పండుగతో మేడారం చెట్లతో పచ్చదనంలా వ్యాపించేలా తిర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అలం సుదీర్‌కుమార్ తెలిపారు. మొక్క పండుగ ఆత్మీయ సమ్మేళనానికి ప్రజాప్రతినిధులను, జిల్లా అధికారులను, భక్తులను, ప్రజలను ఆహ్వానించనున్నట్లు తెలిపారు.

జోరుగా బియ్యం దందా!

- టన్నుల కొద్ది తరలుతున్న రేషన్ బియ్యం
- మామూళ్ల మత్తులో అధికారులు



పట్టుబడిన రేషన్ బియ్యం చూపుతున్న అధికారులు(ఫైల్)

మొగుళ్లపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో పీడీఎస్ బియ్యం అక్రమ దందా జోరుగా సాగుతోంది. అక్రమార్కులకు మూడు పువ్వులు, ఆరుకాయల చందంగా మారింది. గ్రామాల్లోని ప్రజల వద్ద తక్కువ ధరకు పీడీఎస్ బియ్యాన్ని విక్రయించి పలు చోట్ల నిల్వలను ఏర్పాటు చేసి టన్నుల కొద్ది బియ్యాన్ని మహారాష్ట్ర వంటి పొరుగు రాష్ట్రాలకు ఎక్కువ రేటుకు అమ్ముకుని అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. ఎక్కడో ఒక చోట బియ్యం రవాణా పట్టుబడగా పోలీసులు నామమాత్రంగా కేసులు పెట్టడంతో అక్రమ బియ్యం దందాకు అడ్డూ అదుపు లేకుండా యథేచ్ఛగా కొనసాగుతోంది. మండలంలోని ఆకినపల్లి, పిడిసిల్ల, ఇస్సిపేట, పర్లపల్లి, తదితర గ్రామాల్లో నిలువలను ఏర్పాటు చేసుకోని రాత్రి సమయాల్లో వేరే గ్రామాలకు తరలిస్తున్నారు. సోదాలను నిర్వహించి పలువురిపై కేసులు పెట్టినా పూర్తిస్థాయిలో అక్రమ దందాపై దృష్టి సారించకపోవంతో అధికారులకు, అక్రమార్కులకు మధ్య ఒప్పందం ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పట్టపగలు, అర్ధరాత్రి వేళలో బియ్యాన్ని సేకరిస్తూ దర్జాగా అక్రమ వ్యాపారం చేస్తున్నారు.

కమీషన్లతో రవాణా..

బియ్యం దందా చేస్తున్న అక్రమార్కులు గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి అధికారులకు ముడుపులు చెల్లిస్తూ యథేచ్ఛగా వ్యవహారం నడుపుకుంటున్నారు. వాహనాల్లో పీడీఎస్ బియ్యాన్ని రవాణా చేస్తున్న సమయంలో అధికారులకు ముందస్తు సమాచారం ఇస్తూనే ముడుపులు అందించి పక్క రాష్ట్రాలకు బియ్యాన్ని తరలిస్తున్నట్లు ప్రజలు వాపోతున్నారు. ఇదంతా అధికారుల అండదండలతో నడుస్తుందని ఆరోపిస్తున్నారు. అక్రమార్కులకు కళ్లెం వేయాల్సిన అధికారులే కొమ్ము కాస్తున్నారని చర్చించుకుంటున్నారు.

రైతుకు పాముకాటు



చికిత్స పొందుతున్న రవీంద్ర

వెంకటాపురం(కె): మండల పరిధిలోని పాత్రాపురం గ్రామంలో రైతు పాముకాటుకు గురైన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. పాత్రాపురం గ్రామానికి చెందిన అల్లి రవీంద్ర గ్రామ శివారుల్లో ఉన్న అతడి పొలంలో పనిచేసుకునేందుకు వెళ్లాడని తెలిపారు. కాగా పొలంలో పనిచేస్తుండగా పాము కాటు వేయటంతో పక్క పొలంలో ఉన్న తమ బంధువులు వచ్చి పామును చంపి రవీంద్రను ఆటోలో వెంకటాపురం వైద్యశాలకు తరలించి చికిత్స అందించారు. ప్రస్తుం రవీంద్ర ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపారు.